# NATIONAL FORUM OF BSNL UNIONS AND ASSOCIATION

**(NFTE, SEWA, BTEU, TEPU PEWA, TOA)**

**Andhra Pradesh Circle: Vijayawada**

**Date: 13-07-2017**

**TO**
**The Convener**
**BSNL Unions and Associations, Executives-Nonexecutives,**
**AP Circle Vijayawada**

డియర్ కామ్రేడ్స్,

**Sub: -** పి.ఆర్.సి సాధన – ఆందోళనలు – 3 వ దశ లో మొత్తం అన్ని యూనియన్స్/అసోసియేషన్స్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్స్ (రెండు ఫోరమ్స్) కలసి నిరవధిక సమ్మె లోకి వెళుటు గురించి - అభ్యర్ధన

***

ది.01.01.2017 నుండి బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులకు మూడవ వేతన సవరణ జరగవలసి వున్నది. "ఎఫర్డబిలిటీ" అనే షరతు అడ్డంకి గాను మరియు నిరోధకము గా మారినది అన్న విషయము అందరికి తెలియును. ఇది కేంద్ర ప్రభుత్వము తొలగించ వలయును.బి.ఎస్.ఎన్.ఎ.ఎల్. లో ని అన్ని యూనియన్స్/ అసోసియేషన్స్ యునైటెడ్ గా పోరాడితే గాని మనం విజయం సాధించలేము అనే విషయం అందరు గమనములోకి తీసికోవలయును'

బి.ఎస్.ఎన్.ఎల్ లో యూనియన్స్/అసోసియేషన్స్ వేరు వేరు గా రెండు ఫోరమ్స్ గా ఆందోళన చేయటం వలన డిమాండు ఒకటే అయినప్పటికీ "ఏకత్వం లో భిన్నత్వం" సుస్పష్టం గా కనుపించు చున్నది. ఇది మన ఆందోళన సాఫల్యము అగుటకు మంచి మార్గము కాదు. పి.ఆర్.సి తో సంభంధం లేని అంశములు ఆందోళన లో పెట్టారని, JAC తరుపున మేనేజ్ మెంటు తో గాని/ ప్రభుత్వం తో గాని సమస్యలు తీసుకొని వెళ్ళేటప్పుడు ఏక పక్షం గా వ్యవహరించారు అనేవి ఆరోపణలు. అందువలనే రెండు ఫోరమ్స్ గా ఏర్పడుటకు కారణములు అయినవి.

ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితులలో బి.ఎస్.ఎన్.ఎల్ పని చేయుచున్న రెండు లక్షల మంది ఉద్యోగుల శ్రేయస్సును సాధించవలసిన PRCని దృష్టి లో ఉంచుకొని అందరం తమ తమ జండాలను ప్రక్కన పెట్టి ఒకే ఎజెండా(PRC ) తో ముందుకు వెళ్ళవలసిన అవసరము ఉన్నది .

బి.ఎస్.ఎన్.ఎల్ యూనియన్స/అసోసియేషన్స  ది.27.07.2017 న ఒక రోజు సమ్మె చేయుటకు నిర్ణయించుట జరిగినది. కానీ **PRC** సాధన ఒక **BSNL** తో మాత్రమే సంభందించిన అంశము కాదు. **BSNL, DOT, DPE,** మరియు కేంద్ర ప్రభుత్వములు నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. ఇంత పెద్ద సమస్య ఒక రోజు సమ్మె తో పరిష్కారము అయ్యేది కాదు. మనం అందరము కలసి సమస్య పరిష్కారము  అగు వరకు నిరవధిక సమ్మె లోకి వెళ్ళవలసి ఉన్నది.

కావున మేము జాతీయఫోరం యూనియన్స/అసోసియేషన్స -,ఆంధ్ర సర్కిల్ తరుపున మీ ఎగ్జిక్యూటివ్స-నాన్ఎగ్జిక్యూటివ్స కు ది.27.07.2017 న తలపెట్టిన ఒక రోజు సమ్మె ను వాయిదా వేసుకోవలసినది గా అప్పీల్ చేయుచున్నాము. అందరం కలసి సంప్రదింపుల అనంతరము నిరవధిక సమ్మె లోకి వేళ్ళు అంశమమును పరిశీలించ వలసినది గా కోరుచున్నాము. ఈదిశగా కేంద్ర నాయకత్వము ను/సెంట్రల్ ఫోరం నాయకత్వమును ఒప్పించగలరు అని ఆశించుచున్నాము. ఇదే రకమైన అప్పీల్ ను మా ఫోరమ్ నాయకులకు పంపించుట జరిగినది. మనం తీసుకొనే ఈ నిర్ణయం భవిష్యత్తు తరాలకు ఒక మైలు రాయి గా చరిత్ర పుటలలో నిలవగలదు అని ఆశించుచున్నాము.

ధన్యవాధములతో.

ఇట్లు,
భవధీయులు

(R.Maheswara Rao)
Chairman,Forum & CS,SEWA,AP

(Ch.Chandrasekhara Rao)
Convener,Forum& CS,NFTE-BSNL, AP